



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి - 04 సంచిక - 334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 27 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-


# వైవీ సుబ్బారెడ్డి.. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి



- ఆస్తులకు వారి పేర్లు పెట్టుకుంటే వారివే అవతాయా?
- మేము ఆనాడు అభ్యంతరం చెప్పలేదు కనుకే పేర్లు వచ్చాయి
- తల్లిని కోర్ఉటకు ఈడ్చే కొడుకు ఉంటాడా..
- ఇది ఘర ఘర్‌కీకహానీ ఎలా అవుతుంది
- మీడియా సమావేశంలో షర్మిల కన్నీటి పర్యంతం

2లో

**అక్షర విజేత, విజయవాడ**

వైవీ సుబ్బారెడ్డి.. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. అన్ని కుటుంబాల్లో ఉంటే వ్యవహారం అంటూ తమఆస్తులపై జగన్ చేసిన వ్యాఖ్యలపై షర్మిల మండిపడ్డారు. తల్లిపై కేసులు పెట్టి కోర్టుకు లాగడం ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమోషన్‌కు గురైన షర్మిల కన్నీటి పర్యంత అయ్యారు. విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సుబ్బారెడ్డి వ్యాఖ్యపై స్పందించారు. 'న బిడ్డలు కూడా మీ కళ్ల ముందే

## జగన్ హయాంలోనే విద్యుత్ భారానికి ఆమోదం

- రూ. 11,826 కోట్ల భారం పడుతోంది
- విద్యుత్ కొనుగోళ్లలో క్విడ్‌ప్రోకో జరిగింది
- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



2లో

**అక్షర విజేత, విజయవాడ**

వైసీపీ హయాంలో విద్యుత్ కొనుగోళ్లలో జగన్ క్విడ్ ప్రోకో విధానం ద్వారా వచ్చిన సొమ్మును వైఎస్ జగన్ తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించారని ఏపీ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమర్ ఆరోపించారు. ఐదేళ్లలో జరిపిన విద్యుత్ కొనుగోళ్లలో జగన్ ప్రభుత్వం పారదర్శకత పాటించలేదని విమర్శించారు. జగన్, పెద్దిరెడ్డి బొగ్గు కొనుగోళ్ల వ్యవహారం రహస్యంగా నడిపించారని పేర్కొన్నారు. ఏపీలో ఇంధన సర్దుబాటు ఛార్జీల వసూళ్లకు జగనే అనుమతి ఇచ్చారని వెల్లడించారు. ఆయన అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రస్తుతం ప్రజల మీద బారం పడుతుందని వివరించారు. ఏపీ జెన్‌కోను నిర్వీర్యం చేశారని, ప్రజావసరాల కోసం ఇష్టారాజ్యంగా ప్రైవేట్ వ్యక్తుల నుంచి అధిక

## తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు



**తిరుపతి,అక్షర విజేత,**

తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజ్ పార్క్, వైస్రాయ్ హోటల్ సహా మరో రెండు ప్రాంతాలకు తాజాగా బాంబు బెదిరింపుల మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో ఆయా హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ వెంకట నారాయణ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఎక్కడా పేలుడు పదార్థాలు దొరకలేదు. దీంతో వాటిని ఫేక్ మెయిల్స్‌గా పోలీసులు నిర్ధారించారు. అనంతరం ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తిరుపతిలో నాలుగు రోజుల క్రితం కూడా ఈ నాలుగు హోటళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు తనిఖీలు చేపట్టారు. అప్పుడు కూడా ఫేక్ మెయిల్స్‌గా నిర్ధారించారు. దీనిపై రెండు కేసులు నమోదు చేశారు.

## చంద్రబాబు ఆటలో షర్మిల ఓ బంతి

- బాబు స్క్రిప్టునే చదువుతున్న షర్మిల
- మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఎదురు దాడి



2లో

## ఎస్వీ గోశాలను తనిఖీ చేసిన టీటీడీ ఈవో



**తిరుపతి,అక్షర విజేత,**

తిరుపతిలోని వేంకటేశ్వర గోశాలను టీటీడీ ఈవో జె.శ్యామలరావు, జేఈవో గౌతమి శనివారం సాయంత్రం తనిఖీ చేశారు. నెయ్యి ప్లాంటు, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్, దాణా మిక్సింగ్ యూనిట్, అగరబత్తిల యూనిట్ లో చేపట్టిన ప్రోజెక్టులను పరిశీలించి నాణ్యత మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

# జగన్ హయాంలోనే విద్యుత్ భారానికి ఆమోదం

రేట్లకు విద్యుత్ కొనుగోళ్లు చేశారని మండిపడ్డారు. జగన్ కారణంగా ప్రస్తుతం ఏపీ ప్రజల మీద 2023-24 సంవత్సరానికి మరో రూ. 11,826 కోట్ల భారం పడుతుందని వెల్లడించారు. జగన్ హయాంలోనే డిస్కంలు వసూళ్లకు అనుమతి కోరాయని తెలిపారు. వాయిదా వేస్తూ, కమిషన్ ముగిసే మూడు రోజుల ముందుగా వసూళ్లకు ఆదేశాలు ఇచ్చారన్నారు. జగన్ చేసిన పాపాలే ప్రజల మెడకు ఉరితాళ్లని దుయ్యబట్టారు. గత ఐదేళ్లలో జగన్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా ప్రస్తుతం ప్రజల మీద విద్యుత్ ఛార్జీల భారం పడుతోందని వెల్లడించారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరైన ఏపీ జెన్‌కోను నిర్వీర్యం చేసి.. ప్రజావసరాల కోసం అనే పేరుతో యథేచ్ఛగా ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోళ్లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో జరిపిన విద్యుత్ కొనుగోళ్లలో జగన్ సర్కారు ఎక్కడా పారదర్శకత పాటించలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. విద్యుత్ కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో విధానం ద్వారా వచ్చిన సొమ్మును తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించారని ఆరోపించారు. జగన్, పెద్దిరెడ్డి బొగ్గు కొనుగోళ్ల వ్యవహారం అంతా రహస్యంగానే నడిపించారన్నారు. జగన్ బరితెగింపు దోపిడీ కారణంగా గత పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. జగన్ చేసిన పాపాల కారణంగా ప్రస్తుతం ఏపీ ప్రజల మీద 2023-24 సంవత్సరానికి మరో రూ.11,826.42 కోట్ల భారం పడుతోందన్నారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలన చూసి ఓర్వలేక సాక్షి పత్రికలో తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు ఆటలో షర్మిల ఓ బంతి

**కడప,అక్షర విజేత.**

:వైఎస్సార్ కుటుంబంలో ఆస్తి పంపకాల వ్యవహారం ప్రస్తుతం రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఆస్తి పంపకాలకు సంబంధించి జగన్‌ను ఉద్దేశించి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో షర్మిల వ్యాఖ్యలపై మాజీమంత్రి పెద్దిరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు స్క్రిప్ట్ నే షర్మిల చదువుతున్నారని.. ఇవన్నీ ఎన్నికల ముందు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. ఆమె కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. జగన్‌ను రాజకీయంగా దెబ్బతీసేందుకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు ఆడుతున్న ఆటలో షర్మిల బంతిగా మారారన్నారు. పార్టీ బలోపేతం కన్నా జగన్‌ను రాజకీయంగా దెబ్బ తీయడమే లక్ష్యంగా షర్మిల భావిస్తున్నారని విమర్శించారు. జగన్ విద్యుత్ శాఖతో మీటింగ్ జరిగితే ఛార్జీల పెంపు కోసమే అంటూ లీకులు ఇచ్చేవారన్నారు. కరెంటు ఛార్జీలు పెంచడం కోసమే మీటింగ్ అని చెబుతారంటూ మండిపడ్డారు. జగన్ తప్పిదం వల్లే ఛార్జీలు పెంచాల్సి వచ్చిందని కూడా అంటారన్నారు. విషపూరిత ధోరణిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తోందన్నారు. రాష్టంలో ఏం జరిగినా దానికి జగనే కారణమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయం దండగా అన్న చంద్రబాబు.. రైతుల పట్ల సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విరుచుకుపడ్డారు.వైఎస్ రాజశేఖరరెడ్డి బ్రతికుండగానే జగన్, షర్మిలకు సమానంగా ఆస్తి పంపకాలు చేశారని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి అన్నారు. జగన్‌కు బెంగుళూరులో ఇళ్ళు ఉందని షర్మిలకు హైదరాబాద్ లోటస్ పాండ్

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం.



**అక్షర విజేతా మంత్రాలయం,**

ఈరోజు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం.కార్యకర్తల సంక్షేమము ఆర్థిక స్థితిగతుల దృష్టిలో పెట్టుకొని మేలు చేకూరే విధంగా సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త ప్రమాద ఆవశత్తూ మరణిస్తే 5 లక్షల భీమా, ఆకాల మరణం చెందితే 10వేల మట్టి ఖర్చులకు మరియు కుటుంబానికి ఉపాధి అవకాశాలు,కుటుంబానికి విద్య,వైద్య సహాయ సహకారాలు అందచేస్తు ఈ చర్యలు తీసుకోవడం జరిగింది.కావున ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకుంటూ,తమ బంధువులను, స్నేహితులను మన చుట్టూ ఉన్న వాళ్ళను సభ్యత్వం తీసుకునే విధంగా మన వంతుగా కృషి చెయ్యాలని కోరారు.ప్రతి ఒక్క కార్యకర్త ఒక సవాలుగా స్వీకరించి జిల్లాలోనే అత్యధిక సభ్యత్వ నమోదులు చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమములో తెదేపా సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్,వెంకటపతి రాజు,సౌద్రి బసవరాజు,రాజు స్వామి,టిప్పు సుల్తాన్, రామలింగన్న,కురువ వీరేశ్, పట్టాభి,రాజనం దా యువ నాయకులు సతీష్ నాయుడు సురేష్ నాయుడు,చంద్రన్న, తిక్కయ్య, రంగస్వామీ శంకర్,నరసన్న,బసవరాజు,దొడ్డన్న గౌడ్,నరసింహులు,భాషా, డేవిడ్, వీరేష్,నరసింహులు మొదలగు తెలుగు యువత,కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# వైవీ సుబ్బారెడ్డి.. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి

పెరిగారు.. వారికి అన్యాయం చేయాలని ఎలా అనిపించింది. అన్ని విషయాలు తెలిసి కూడా బాబాయి ఎందుకిలా మాట్లాడుతున్నారు' అని కన్నీటి పర్యంతమయ్యారు. జగన్ పదవులు ఇస్తే సుబ్బారెడ్డి అనుభవిస్తున్నారు.. ఆయన అలా మాట్లాడకపోతే ఇంకెలా మాట్లాడుతారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు ఆర్థికంగా లాభపడ్డారు. సుబ్బారెడ్డే కాదు.. సాయిరెడ్డి కూడా అలాగే మాట్లాడొచ్చు. ఎందుకంటే ఆయన కూడా వాళ్ల టీమ్‌లోనే ఉన్నారు. జగన్ పక్కన వాళ్లు ఉన్నారని తెలిసి కూడా నిన్న రాసిన లేఖలో వాళ్ల పేర్లు ప్రస్తావించాను. నేను చెబుతున్నది నిజమని ప్రమాణం చేయగలను. సుబ్బారెడ్డి చెబుతున్నది కూడా నిజమని ఆయన ప్రమాణం చేయగలరా? నలుగురు మనవళ్లకు ఆస్తిలో సమాన వాటా అని రాజశేఖర్‌రెడ్డి బ్రతికుండగానే చెప్పారు. ఇది నిజం.. నా బిడ్డలమీద ప్రమాణం చేసి చెబుతున్నా. ఇది నిజం కాదని.. సుబ్బారెడ్డి, జగన్ ఇద్దరూ వారి బిడ్డలపై ప్రమాణం చేసి చెప్పగలరా? నాకు రావాల్సిన ఆస్తిలో వాటా ఇవ్వకుండా ఏవో చెబితే ఎలా? నా మేలు కోరతానని వైఎస్‌కు జగన్ మాట ఇచ్చారు. సాక్షిలో, భారతి సిమెంట్స్‌లో వాటాలు మావని జగన్ ఎలా చెబుతారు? కంపెనీలకు భారతి, జగతి అని వాళ్ల పేర్లు పెట్టుకున్నారట. ఆరోజు ఆ పేర్లు పెట్టుకోగలిగారంటే కారణం.. రాజశేఖర్‌రెడ్డి అనుమతిచ్చారు, నేను అడ్డు చెప్పలేదు కాబట్టే. పేర్లు పెట్టుకున్నంత మాత్రాన ఆస్తులు మొత్తం వారివే అనే రూల్ ఏమైనా ఉందా? ఆస్తులు మొత్తం జగన్‌వే కాబట్టి ఆయన జైలుకు వెళ్లారని సుబ్బారెడ్డి చెబుతున్నారు. భారతి పేరు మీద ఆస్తులు ఉంటే ఆమె ఎందుకు జైలుకు వెళ్లలేదు? ఎవరైనా గిఫ్ట్ ఇస్తే ఎంవోయూ రాసుకుంటారా? మీరు ఎంవోయూ రాశారంటేనే ఇవ్వాల్సిన బాధ్యత ఉందని అర్థం. దీనికి సుబ్బారెడ్డి సమాధానం చెప్పాలి. కన్నతల్లిపై కేసు వేసిన వ్యక్తి ఈ లోకంలో ఎవరైనా ఉన్నారా? ఇలాంటి గొడవలు అందరి ఇళ్లలో ఉండేవే అని అని సునాయాసంగా మాట్లాడుతున్నారు. మీకు మానవత్వం లేదా?ఎవరో మాట్లాడితే బాధపడేదాన్ని కాదు.. సుబ్బారెడ్డి బాబాయి మాట్లాడే వరకు చాలా బాధపడ్డా. కళ్లలో నీళ్లు తిరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ కోసం నేను, అమ్మ.. ఎంతో కష్టపడ్డాం. ఐదేళ్లుగా ఎంవోయూ నా దగ్గర ఉన్నా ఒక్క మీడియా హౌస్‌కు వెళ్లలేదు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎంవోయూ వాడుకోలేదు.. ఎక్కడా బయటపెట్టలేదు. వైఎస్ కుటుంబం గురించి చెడ్డగా చెప్పుకొంటారనే ఎంవోయూ గురించి ఎప్పుడూ చెప్పలేదు. జగన్ కోసం రెండు ఎన్నికల్లో పాదయాత్ర చేశా. చెల్లి కోసం ఇది చేశానని జగన్ జన్మలో ఒక్కటైనా చెప్పగలరా? జగన్ బెయిల్ రద్దవుతుంది కాబట్టి కోర్టులో కేసు వేశామని చెబుతున్నారు. తనకి లాభం జరుగుతుంది అంటే తల్లిని కోర్టుకు ఈడుస్తారా? సొంత కుమారుడే తల్లిని కోర్టుకు లాగడం దారుణం కాదా? రాజశేఖర్‌రెడ్డి పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోతే.. కేసు నుంచి జగన్ బయటపడటం అసాధ్యమని భావించి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మూడు కోర్టుల చుట్టూ తిరిగి రాజశేఖర్‌రెడ్డి పేరును సీబీఐ ఎఫ్ఐఆర్‌లో చేర్పించారు. తనకు లాభం జరుగుతుందనుకుంటే ఎంతటివారినైనా జగన్ అణచివేస్తారు. విజయమ్మను కోర్టుకు లాగడానికి కారణం ఎవరు? మీ నాయకుడు ఎలాంటి వాడో వైకాపా శ్రేణులు ఆలోచించాలి. జగన్ లాంటి వ్యక్తి నాయకుడో.. శాడిస్టో వైకాపా నేతలు అర్థం చేసుకోవాలి. నేనేం తప్పు చేశానో చెప్పాలని వైకాపా నేతలు, కార్యకర్తల్ని అడుగుతున్నా అని షర్మిల అన్నారు.

# మెదక్ జిల్లా అంటే మెతుకు సీమగా బియ్యపు గింజగా గుర్తింపు ఉండాలి...

**- సమోచిత ఆలోచనలతో ప్రతిపాదనకలు తయారు చేయండి...**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**









**అక్షరవిజేత మెదక్ జిల్లా ప్రతినిధి:**

మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి శాఖల వారీగా మౌలిక వసతుల కల్పన పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపరిచేందుకు శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేయడంపై ఇరిగేషన్, ఆర్ అండ్ బి, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ, టూరిజం అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలపాలని మెదక్ జిల్లా శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా అభివృద్ధిపై శాఖల వారీగా ప్రతిపాదనలు తయారుచేసి అందించిన పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని సూచించారని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధిపై ప్రతిపాదన సిద్ధం చేసే దిశగా చర్చిస్తున్నట్లు చెప్పారు .మెదక్ ఎంట్రన్స్ లో వెల్కమ్ బోర్డు సరికొత్త ఆలోచనలతో మెదక్ అంటే మెతుకు సీమ బియ్యం గింజ బ్యాక్ గ్రౌండ్ వచ్చే విధంగా చూపరులను ఆకట్టుకునే విధంగా తయారు చేయించాలన్నారు, యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సెంటర్లో కుక్కల,కోతులజంతు జనన నియంత్రణ చర్యలు చేపట్టడం, వైద్య కళాశాల ప్రాంగణంలో హాస్పటల్, స్టాఫ్ క్వార్టర్స్ సిబ్బంది వసతి గృహాలు, ఎస్టిమేట్స్ సిద్ధం చేయడం, టూరిజం అభివృద్ధి ఏడుపాయల వనదుర్గ దేవాలయానికి సంబంధించి రోడ్డు వైడింగ్ హెూటల్ కం టూరిజం గెస్ట్ హౌస్, మెయిన్ రోడ్ నుంచి టెంపుల్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పార్కింగ్ స్థలాలు మెదక్ చర్చి సంబంధించి వచ్చే డిసెంబర్ నాటికి చర్చి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని చర్చి పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ పరంగా మెదక్ చర్చి ప్రాంగణం లో సభ్యులతో సమన్వయంతో అభివృద్ధికి ఎస్టిమేట్స్ తయారు చేయాలన్నారు.మెదక్ బస్టాండ్ మోడ్రనైజేషన్, సరికొత్త ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్ ఇరిగేషన్ చెరువులు మినీ ట్యాంక్ బండ్స్, మెదక్ పోర్ట్ అభివృద్ధి, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి బ్రిడ్జెస్, యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసే దిశగా నివేదిక తయారు చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనతో జిల్లా అభివృద్ధి ఇతర జిల్లాలతో పోటీ తత్వంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్, ఇరిగేషన్ ,దేవాదాయ వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులోని ఆశీర్వదించిన నిసార్ అహ్మద్

**రామసముద్రం 26 అక్షర విజేత.**

రామసముద్రం మండలంలో దీన్ని పల్లె సమీపంలో గౌతమరాయ స్వామి మోరకొండ కళ్యాణ మండపంలో రామసముద్రం పంచాయతీ గాజుల నగరానికి చెందిన వైసిపి కార్యకర్త గంగాధర కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరుని ఆశీర్వదించిన ప్రత్యూష వెడ్స్ భాస్కర ఆశీస్సులు అందించిన మదనపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నిసార్ అహ్మద్. ఆయనతోపాటు నాయకులు భాస్కర్ గౌడ్,ప్రకాష్,గంగాధర,మాల మహానాడు మండల ఉపాధ్యక్షుడు మెకానిక్ వెంకటేష్,వెంకటరమణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

STATE NEWS

ఆదివారం 27 అక్టోబర్ 2024



# వంద రూపాయలతో సభ్యత్వం తీసుకున్న వారికి అయిదు లక్షల ప్రమాద బీమా





అక్షర విజేత కొత్తపేట

-ఇది పార్టీ సభ్యత్వమా లేక బీమా పథకమా అని ప్రజలకు అర్థం కాని విషయం...?-నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావుపార్టీ సభ్యత్వం కార్యకర్తల కుటుంబానికి భరోసా అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట నియోజకవర్గానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వాడపాలెం గ్రామంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి అండగా ఉంటున్న కార్యకర్తల కోసం వారి కుటుంబ సభ్యుల భరోసా కోసం పార్టీ కృషి చేస్తుదని తెలిపారు.వంద రూపాయలతో సభ్యత్వం తీసుకున్న వారికి అయిదు లక్షల ప్రమాద బీమా,సాధారణ మరణానికి పది వేల రూపాయలు మట్టి ఖర్చుల కోసం ఇస్తారని చెప్పారు.పార్టీ నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష రూపాయల సభ్యత్వాన్ని తీసుకుంటున్నట్టు సత్యానందరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,బండారు బులితాత,ధరణాల రామకృష్ణ,బూసి భాస్కరరావు, బండారు వీరబాబు,చీకట్ల అబ్బు, బూత్ కన్వీనర్లు, నాయకుల మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి చొరవ రాష్ట్ర రాజధాని అమరావతికి వరం

అక్షర విజేత మంగళగిరి...

ఈరోజు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు దాదాపుగా రూ. 2,245 కోట్లతో 57 కి.మీ. రైల్వే లైన్...దీనిలో భాగంగా 3.2 కి.మీ. మేర కృష్ణా నదిపై రైల్వే బ్రిడ్జ్ ఈ రైల్వే బ్రీడ్జ్ ద్వారా దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు రాకపోకలు మరింత సులభంగా ఉంటుంది మచిలీపట్నం, కాకినాడ పోర్టులకి కూడా అనుసంధానం చేస్తూ అంగీకారం ఐటీ హబ్ ఏర్పాటు చేయడం సంతోషకర విషయం ఐటీ హబ్ ఏర్పాటు చేసిన సందర్భంగా మంగళగిరి ఎమ్మెల్యే మరియు ఐటి మంత్రి నారా లోకేష్ గారికి ధన్యవాదాలు అలానే ఎన్నికల సమయంలో మాట ఇచ్చినట్లు గా మంగళగిరి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు మంగళగిరి లో 100 పడకల ఆసుపత్రి మరియు స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే నెం - 1 స్థానంలో నిలబెట్టే విధంగా తీర్చిదిద్దుతున్నారు గడిచిన 5 ఏళ్లుగా రాష్ట్రం అభివృద్ధి లో వెనుకబడింది



మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న దానిలో జనసేన పార్టీ కూడా భాగ్యస్వామ్యం అవడం ఆనందంగా

# ముస్లిం మైనార్టీ ప్రముఖులు సయ్యద్ అబ్దుల్ సమద్ కన్నుమూత

అక్షర విజేత మంగళగిరి...

మంగళగిరి టిప్పర్ల బజార్ లో నివాసం ఉండే ముస్లిం మైనార్టీ ప్రముఖులు సయ్యద్ అబ్దుల్ సమద్ శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు. కొంతకాలంగా సమద్ అస్వస్థతతో ఉన్నారు. చిన్నతనం నుంచి స్వయంకృషితో ఎదిగిన సమద్ తొలినాళ్లలో ప్లంబర్ గా పనిచేస్తూ దుబాయ్ వెళ్లారు. దశాబ్దానికి పైగా అక్కడ పనిచేసి ఆర్థికంగా స్థిరపడి మంగళగిరి వచ్చేశారు సమద్ కు భార్య, ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.అంజుమన్ మాజీ కార్యదర్శి, బిస్మిల్లా దమ్ బిర్యాని సెంటర్ అధినేత షేక్ ఇస్మాయిల్ కు స్వయంగా బావ గారైన సమద్ ముస్లిం మైనార్టీ వర్గాల్లోనే కాకుండా , టిప్పర్ల బజార్ ప్రాంతంలో ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు సన్నిహితులు, బంధువుల ఇంట జరిగే ఏ కార్యక్రమమైనా కుటుంబ పెద్దగా సమద్ స్వయంగా దగ్గరుండి అన్ని పనులు చక్కబెడతారు. తాను నివాసముండే టిప్పర్ల బజార్ వీధిలో ఎవరైనా కాలం చేస్తే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించటమే కాకుండా సహాయకారిగా ఉంటారు. అలాగే ఇస్లాంపేటలోని నివాసితులు, బంధు వర్గాలకు చేదోడు వాదోడుగా ఉంటారు సమద్ గౌతమ్ బుద్ధా రోడ్ లోని ఈద్గా కమ్యూనిటీ హాల్ మెయింటెనెన్స్ బాధ్యతలు చూస్తున్నారు. వీరి కుమారులు హోటల్ రంగంలో ఉన్నారు వివాద రహితుడు, అందరితో కలుపుగోలుగా ఉండే సమద్ ఇక లేరన్న విషాద సమాచారం తెలుసుకొని ముస్లిం మైనార్టీ ప్రముఖులతో పాటు అనేకమంది వారితో గల సానిహిత్యాన్ని గుర్తు చేసుకుంటున్నారు. సమద్ లేని లోటు తీర్చలేనిదని, సంతాపం తెలియజేశారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన మంగళగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుడు హనుమంతరావు..





# ఈ భూమి బిడ్డలం హిందువుల మందరం అంటూ కలిసి నడుద్దాం....

అక్షర విజేత రాయదుర్గం

రాయదుర్గం: పట్టణంలోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను స్థాపించి. 99 సంవత్సరాలుగా ప్రాంతాలు, నగరాల నుండి గ్రామాలకు విస్తరించి, సత్ వ్యక్తిత్వ నిర్మాణం, హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి సాంప్రదాయాల పరంపరను కొనసాగిస్తూ, ప్రపంచంలో అత్యంత గొప్పదైన సనాతన ధర్మ ఔన్నత్యాన్ని చాటి చెపుతూ, హిందువులను సంఘటితం చేయడంలో అలుపెరగకుండా, నిస్వార్థంగా పని చేస్తూ త్వరలో 100 సంవత్సరాలకు చేరుకుంటుంది అన్నారు సందర్భంగా 27 తేది న ఆదివారం పథ సంచలన్ కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు ఈ పథ. సంచలన్ కార్యక్రమంలో పాల్గొనడం ప్రతి ఒక్క హిందువుకు గర్వకారణం అంతే కాకుండా హిందువుగా మన భాధ్యత. కావున రాయదుర్గం నియోజకవర్గం నుంచి హిందూ బంధువులందరూ ఈ పథ సంచలన కార్యక్రమంలో పాల్గొనాలని విశ్వ హిందూ పరిషత్ రాయదుర్గం శాఖ తెలిపారు. విశ్వ హిందూ పరిషత్, రాయదుర్గం శాఖ.అధ్యక్షులు -దేవి రెడ్డిపల్లి రాజేష్. ప్రధాన కార్యదర్శి. మద్దిలేటి. సత్యనారాయణ. కోశాధికారి. మాదుగొండే. మల్లికార్జున. బజరంగ్దళ్ సంయోజక్. తట్టే నాగేష్.




# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కామదేనువు అమరావతి..



అక్షర విజేత మంగళగిరి...

అమరావతికి కేంద్ర ప్రభుత్వం రైలు మార్గాన్ని అనుమతులు మంజూరు చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి కామధేను లాంటిది. రాజధాని అమరావతి రైల్వే నిర్మాణ పనులతో రాజధాని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. అమరావతికి రైలు మార్గం కోసం కేంద్ర ప్రభుత్వంతో అనుమతులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి అభినందనీయమని కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సాధించిన విజయంగా మేమెంతో గర్వపడుతున్నామని మంగళగిరి నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు తెలిపారు.

# పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



అక్షర విజేత మంగళగిరి...

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు. తొలి సభ్యత్వం స్వీకరించి నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన చంద్రబాబు నాయుడు గారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, పార్టీ నేతలు, కార్యకర్తలు.ద

# ఘోర రోడ్డు ప్రమాదం...

## అక్కడికక్కడే ఆరుగురు మృతి..



అక్షర విజేత రాయదుర్గం

అనంతపురం: శింగనమల మండలం పరిధిలోని నాయనపల్లి క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం మధ్యాహ్నం సమయంలో శింగనమల మండలంలోని నాయనపల్లి క్రాస్ రోడ్డు వద్ద అనంతపురం. కడప హైవేపై కారును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులోని ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.అతి వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. యాక్సిడెంట్ జరగడంతో అనంతపురం-కడప హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో వెంటనే రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు.వాహనాల రద్దీని క్లియర్ చేశారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భక్తుల కొంగు బంగారం.. మురడి అంజన్న



అక్షర విజేత డి హిరేహాళ్

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి హిరేహల్ మండలంలోని ప్రసిద్ధి గాంచిన మురడీ గ్రామమునందు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు శనివారం విశేషా పూజలు నిర్వహించారు. శ్రీ మురడి ఆంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. స్వామివారు ఆలయంలో అర్చనలు అభిషేకాలు విజేత పూజలు దీపారాధన చేసి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. శనివారం నాడు స్వామివారిని దర్శించుకుంటే మేలు జరుగుతుందని భక్తులు నమ్మకంతో మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మురడి ఎంపిటిసి గంగాధర ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు అర్చకుడు పవన్ భక్తాదులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ప్రయాణికులకు మెరుగైన సర్వీసులు....

## భీమవరం నుంచి అమలాపురంకు నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ంజిబాబు...

అక్షరవిజేత,భీమవరం :

ఏపీఎస్ ఆర్టీసి ప్రయాణికులకు మెరుగైన సేవలను అందిస్తూ నూతన సర్వీసులను కూడా మెరుగుపరుస్తుందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం నుంచి అమలాపురం కు నూతన బస్సును ఎమ్మెల్యే అంజిబాబు భీమవరం ఆర్టీసి బస్టాండ్ లో జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీని బట్టి నూతన బస్సులను ఎక్కువ సర్వీసులను ఆర్టీసి ఏర్పాటు చేస్తుందని, అమలాపురం కు భీమవరం నుంచి ఇప్పటి వరకు 12 సర్వీసులు ఉన్నాయని, ఇప్పుడు నూతన బస్సు ను ప్రారంభించామని అన్నారు. ఆర్టీసి డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత, వారి ప్రయాణంకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సర్వీసులు అందించడమే ఆర్టీసి లక్ష్యమని, ప్రయాణికుల రద్దీని బట్టి సర్వీసులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, టౌన్ హాల్ జాయింట్ సెక్రటరీ బండి రమేష్ కుమార్, ముచ్చకర్ల శివ, ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్ వై సురేష్, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం.... శాసన సభ్యురాలు దివ్య.

**అక్షర విజేత**

తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం తుని నియోజకవర్గంలో అట్టహాసంగా శనివారం ప్రారంభమైంది.ఒకే రోజు తుని రూరల్, తొండంగి, కోటనందూరు,తుని అర్బన్ లో సభ్యత్వ నమోదు ప్రక్రియకు తమ్ముళ్ళు శ్రీకారం చుట్టారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల తొలుత తేటగుంటలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నికి శుభారంభం చేసారు.సీనియర్ నేత గజ్జి అప్పలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి యువనేత యనమల రాజేష్ తో కలిసి విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య తొలిసభ్యత్వాన్ని చోడ్రాజు చిరంజీవి రాజుకు అందజేసారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్ల లోవరాజు, చింతంనీడి



అబ్బాయి స్థానిక నాయకులు గజ్జి రాంబాబు,పప్పు నవీన్,కలగా శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు . తొండంగి మండలం వలసపాకలలో సర్పంచ్ బెక్కం రాధాకృష్ణ,కొల్లా సూరిబాబు,నామాల చంటి,ఎడ్ల రాజు బాబు,నామాల బుల్లి వెంకట్రాజు,అడ్డాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విచ్చేసిన ఎమ్మెల్యే యనమల కొత్త సభ్యత్వాలు అందజేశారు.అలాగే టౌన్ టీడీపీ అధ్యక్షుడు ఇనుగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో తుని పట్టణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యనమల దివ్య హాజరైయ్యారు తొలి సభ్యత్వాన్ని కుసుమంచి సత్యనారాయణకు అందజేసారు.ఈకార్యక్రమంలో



మాజీ చైర్ పర్సన్ కుసుమంచి శోభారాణి, టీడీపీ నేతలు మల్ల గణేష్,మోతుకూరి వెంకటేష్ ,రామచంద్ర రాజు, దంతులూరి శ్రీనివాసరాజు, పరవాడ తాతబాబు, తదితరులు పాల్గొన్నారు.అలాగే మండల టీడీపీ అధ్యక్షుడు గాడి రాజబాబు అధ్యక్షతన కోటనందూరు మండలంలో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నికి శుభారంభం చేశారు.బొద్దవరంలో స్థానిక నాయకులు గెడ్డం కన్నయ్య నాయుడు,వేగి గోపి, కేంటిన్ స్వామి నాయుడు,ఎల్లపు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ రమణ,నందిక దేవత ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య కొత్తసభ్యత్వాలు అందజేసారు ఈ సందర్భంగా ఆయా సభల్లో మాట్లాడిన ఎమ్మెల్యే యనమల దివ్య తెలుగుదేశం పార్టీ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిందని నాడు ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు నిరుపేదల సంక్షేమానికి అనేక జన రంజక పథకాలను అమలు చేస్తున్నారు అన్నారు. పార్టీ సభ్యత్వం పొందిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాల పిల్లల ఉన్నత విద్యకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెంటకోట భాస్కర్ సత్యనారాయణ దంతులూరి,చిరంజీవ రాజు, గుడివాడ అప్పలనాయుడు, బోడపాటి సత్యనారాయణ, వెలగా వెంకట కృష్ణారావు, పోతల సూరిబాబు చిటికెల సత్యనారాయణ షేక్ నవాబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సభ్యత్వ నమోదు ప్రారంభించిన మంతెన

**అక్షరవిజేత,భీమవరం:**

తెలుగుదేశంపార్టీ సభ్యత్వం 100 రూపాయలతో తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయల నష్టపరి హారము మరియు మరణిం చిన రోజే 10 వేల రూపాయలు మట్టిఖర్చులు కింద చెల్లిస్తా మని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏపీఐసీసీ చైర్మన్ మంతెన రామరాజు తెలిపారు. భీమ వరం పట్టణం 6 వార్డు బొక్కవారిపాలెంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు, పునరుద్ధరణ కార్యక్రమాన్ని మంతెన రామరాజు ప్రారంభిం చి మాట్లాడుతూ ఒక లక్ష రూపాయలు చెల్లించిన వారికి శాశ్వత సభ్యత్వం టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన విధానాన్ని ప్రవేశపెట్టారని నరసాపురం పార్లమెంట్లోని 7 నియోజకవర్గాల ప్రజలు,నందమూరి అభిమానులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరు



ఈఅవకాశాన్ని ఉపయోగించుకుని రికార్డులు స్థాయిలో సభ్యత్వ నమోదు పునరుద్ధరణ చేయించుకోవాలని తెలిపారు.వీరవాసరం మండలం నేలపోగుల గ్రామం, భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామం, భీమవరం పట్టణం బొక్కవారిపాలెంలో సభ్యత్వ సేకరణ కార్యక్రమలలో పాల్గొన్న భీమవరం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడుకు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంపార్టీ దేశ రాజకీయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించి తెలుగు ప్రజలకు అండగా ఉన్న ఏకైక పార్టీఅని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి కేంద్ర కార్యాలయంలో లాంచనంగా ప్రారంభించగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో సభ్యత్వ సేకరణ ప్రారంభమైందని భీమవరం నియోజకవర్గంలో గతంలో కంటే ఎక్కువ



సభ్యత్వాలు నమోదు చేయించి రికార్డు సృష్టించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.వీరవాసరం మండలం నేలపోగుల గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు టిడిపి సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమాతో పాటు విద్య, వైద్యం ఉపాధి సహాయని అందిస్తుందని తెలిపారు.భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామంలో టిడిపి సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ 100 రూపాయలు చెల్లించి టిడిపి సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాల వారికి గతంలో 2 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ప్రస్తుతం 5 లక్షల రూపాయలు పెంచి ఇవ్వనున్నారని తెలిపారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముందుగా టిడిపి రాష్ట్ర అంగన్వాడీ డ్వాక్రా సంఘాల ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ భీమవరం ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు సభ్యత్వాలు పునరుద్దించుకొగా ఇంటింటికి వెళ్లి సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమాలలో భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు వీరవాసరం భీమవరం మండలాల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ రేవు వెంకన్న కౌరు పృథ్వీశంకర్ టిడిపి నాయకులు మాదాసు కనకదుర్గ ఎండి షబీనా గంధం రాధ మైలాబత్తుల ఐజాక్ బాబు చల్లబోయిన సుబ్బారావు బొక్క చంద్రమోహన్ పామర్తి వెంకటరామయ్య చేల్లబోయిన గోవింద్ మద్దుల రాము గుడూరి రమేష్ బొక్క హనుమంతు బొక్క సూరిబాబు జంపన ధనరాజ్ పాలా రామదాసు పాల వెంకటరామకృష్ణ చెరుకుపల్లి సంతోష్ కుమార్ నీలాతి రమేష్ కోంద్రు శ్రీనివాస్ మిర్తిపాటి గున్నెశ్వరరావు మరపట్ల శ్యాంబాబు ఎండి ఫిరోజ్ ఎండి షాపు గోలగాని రమేష్ నియోజకవర్గ గ్రామ వార్డు కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కే ఆర్ లో ప్రారం భమైన జేఎన్టీయూకే ఇంటర్ కాలేజీ ఎట్ బాస్కెట్బాల్, నెట్ బాల్ కాంపిటీషన్స్...

**అక్షరవిజేత,భీమవరం:**

రెండు రోజులపాటు భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే జె ఎన్ టి యు కె సెంట్రల్ జోన్ అంతర్ కళాశాలల బాస్కెట్బాల్, నెట్ బాల్ పోటీలు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. పోటీలను కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడల కమిటీ కన్వీనర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ జేఎన్టీయూకే పరిధిలో బాస్కెట్బాల్ కు 21 టీమ్స్, నెట్ బాల్ కు పది టీమ్స్ హాజరయ్యారన్నారు. పోటీలకు పరిశీలకులుగా విజయవాడ లైలా కళాశాల నుండి రాజేష్, ఒంగోలు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ అథారిటీ నుండి శ్రీనివాసరావు హాజరయ్యారన్నారు. నెట్ బాల్ కు వైజాగ్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ కు చెందిన బి వెంకటేశ్వర్లు, పశ్చిమగోదావరి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ డి ఖాన్ హాజరయ్యారని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఉమెన్ బాస్కెట్బాల్ , నెట్ బాల్ పోటీలు ప్రారంభమవుతాయి అని చెప్పారు. కార్యక్రమాలు కళాశాల అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ హరిమోహన్, జి సారిక, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆప్తవాజపేయమ్ మహా యాగం బ్రోచర్ ఆవిష్కరణ



**అక్షరవిజేత,భీమవరం**

నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు పాలంగి రోడ్లోని శ్రీభమి డి సూరన్న లే అవుట్లో శ్రీఉమా రామలింగేశ్వర ట్రస్ట్ (నెల మూరు) ఆధ్వర్యంలో ఆప్తవాజపేయమ్ (శరద్వాజ పేయ మ్) మహాయాగాన్ని నిర్వహి స్తున్నట్లు యజ్ఞ కమిటీ భీమవరం సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, నడింపల్లి బంగార్రాజు తెలిపారు. భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మహాయాగం బ్రోచర్ ను ఆవిష్కరించారు. శ్రీచండీ, మహారుద్ర పూర్వక కోటి దీపోత్సవ, కోటి కుంకుమార్చన సహిత మహాయాగాన్ని నిర్వహిస్తున్నామని, ఇది 80వ యాగమాని, మే 15న భీమవరంలో 79వ అతిరాత్ర మహాయగాన్ని చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో దేవస్థాన సభ్యులు పాల్గొన్నారు.

## రేయింబవళ్లు ప్రజారక్షణలోనే పోలీసులు .. సిఐ నాగరాజు...



**అక్షరవిజేత,భీమవరం :**

పోలీసులు విది నిర్వహణలో ప్రాణాలు సైతం లెక్క చేయా రని, రేయింబవళ్లు ప్రజా రక్షణలోనే ఉంటారని ఒకటో పట్టణ సిఐ నాగరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిఎస్ఎన్ కళాశాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహించారు. సీఐ నాగరాజు మాట్లాడుతూ అరాచకాలు అరికట్టడంలో కొన్ని సమస్యలు కూడా పోలీసులు ఎదుర్కొంటారని, ఎవరిపైనా పోలీసులకు కక్ష ఉండదని అన్నారు. యుద్ధంలో అశువులు బాసిన వారిని స్మరించుకుంటూ పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పోలీసు శాఖ అధికారుల ప్రకారం వారి అంశంపై రెండు కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించామని, గెలుపొందిన వారికి ముగింపు రోజున బహుమతులు, ప్రశంసా పత్రాలను అందిస్తామని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వడుపు గోపి, అల్లు రామకృష్ణ, అల్లు వనజాక్షి, జి గణపతి, గెడ్డం భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్య తెలుసుకుని పరిష్కరించిన శాసన సభ్యురాలు దివ్య...

**అక్షర విజేత కోటనందూరు.**



సమస్య తెలిసుకుని శాసన సభ్యురాలు యనమల దివ్య పరిష్కరించారు. మా దివ్యమ్మ మాత్రం మా సమస్యలను తన సమస్యే అన్న నిండు మనసున్న ప్రజానేత్రిగా తుని మండలం గండి కాలనీ మహిళలు కీర్తిస్తున్నారు.అసలు కథేంటటే .. మద్యం గుత్తేదారుడు వైన్ షాపు గండిలో పెట్టుకునేందుకు సన్నాహాలు చేసుకున్నాడు.అదేమీ కుదరదని స్థానిక మహిళలు భీష్మించారు.ఈ సమస్య ఎమ్మెల్యే యనమల దివ్య చెవికి చేరింది.తక్షణమే స్పందించారూ యనమల దివ్య.కోటనందూరు మండల పర్యటన తిరుగు ప్రయాణంలో ఎమ్మెల్యే కాన్వాయ్ ఆ రూట్లో వెళ్ళే మార్గంలో ఉన్న గండికి చేరుకుంది.ఎమ్మెల్యే ఆగమనంతో మహిళలు అందరూ ఆచోటకు చేరుకున్నారు.మీ సమస్య తెలిసే ఇక్కడికి వచ్చా...అధికారులకు ఆదేశాలిచ్చా..మీ అనుమతి లేకుండా మద్యం దుకాణం ఉండదు.. ఉండబోదని యనమల దివ్య స్పష్టం చేయడంతో మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు.మా మంచి ఎమ్మెల్యే మా దివ్యమ్మ...ఐదు నిమిషాల్లో పరిష్కరించారని తెగ సంబర పడ్డారు మహిళలు.ప్రజా ప్రతినిధంటే మా దివ్యమ్మ లా ఉండాలన్నారు గండికి చెందిన మహిళలు.

# తరలివచ్చిన పలు కంపెనీలు...

## వేల మంది నిరుద్యోగులు హాజరు... మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్...





**అక్షర విజేత రాయదుర్గం**

రాయదుర్గం : 74 ఉడేగోళం గ్రామంలో ఉన్న ప్రభుత్వ కే టి ఎస్ డిగ్రీ కళాశాల యందు బిస్సీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్ మేళా. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ వస్తే కంపెనీకి వెళ్ళండి.జాబ్ పొందాలంటే మ పార్టీ కార్యాలయాన్నికి రండి అన్నారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి కుమార్, జిల్లా కన్వీనర్ రంగస్వామి, జిల్లా అధ్యక్షులు గద్దెల నాగభూషణ, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, కే టి ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హాజరయ్యారు. ఏర్పాటు చేసిన సధా వేదిక నందు జ్యోతి ప్రజ్వలన చేసి పలు కంపెనీల నుండి 20 వచ్చిన ఉద్యోగుల నేతృత్వంలో నిరుద్యోగ యువతీ యువకులను ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఉన్న నిరుద్యోగులు ఈ అవకాశన్ని సద్వినియోగ ఈ సందర్భంగా బిస్పీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వందన కుమార్ మాట్లాడుతూ. పార్టీ చిందనూరు పై ఉంచిన నమ్మకాన్ని ఆయన ఈ విధంగా పార్టీ నుండి ఎటువంటి హామీ, ఆదేశాలు లేకున్నా తన స్వంత ఆలోచనతో ఇంత మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశన్ని కల్పించడం నిజంగా పార్టీ కి, నిరుద్యోగులకు ఇలాంటి నాయకుడు అవసరం అన్నారు. కేటీయస్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. మేము విద్యను అందించగలం. అందులో చాలా తక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు రాకపోచ్చు. అన్నారు. కానీ ఇలాంటి సమయం లో వారికీ అండగా ఈ విధమైన మెగా జాబ్ మేళా ను నిర్వహించి వేల ఉద్యగాలు కల్పిస్తాం అంటూ ముందుకు వచ్చి ఇంత పెద్ద మొత్తం లో కంపెనీలను ఒప్పించి అవకాశాలు కల్పించడం చాలా సంతోషం అన్నారు. అన్ని విధాలాశ్రమించికంపెనీలను నిర్యుద్యోగుల చెంతకే తెచ్చిన ఘనత చిందనూరు నాగరాజు కే దక్కిందని అన్నారు. నిరుద్యోగుల, ప్రజలకు శ్రామికుడు గా పని చేస్తా వారి ఆశయాల కోసం కార్మికుడిని అవుతా. ఇలాంటి జాబ్ మేళా కార్యక్రమాలను ప్రతి 6 నెలలకు ఒకసారి బిస్పి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. ఇంటర్వ్యూ లకు 1 వెయ్యి మంది హాజరు కాగా అందులో 216 మంది వివిధ.కంపెనీ లకు నియామకం. అయినట్టు ఆయన మీడియా కు తెలిపారు. వచ్చిన కంపెనీల వారికి, పెద్దలకు సన్మానం చేసారు. ఈసందర్భంగా నియమితులైన నిరుద్యోగు లకు నియామక పత్రాలు చిందనూరు, నాగరాజు ఆ పార్టీ పెద్దలు, ప్రిన్సిపల్ చేతులు మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ నాయకులు, జానకి. రామంజి. రాముడు, ఉల్లిగప్ప, తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు అభివృద్ధి కొరకు పలువురితో పశ్చిమ ఎమ్మెల్యే సమావేశం

**అక్షర విజేత విశాఖ బ్యూరో::**

జిల్లాలో క్రీడలు అభివృద్ధి కొరకు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు జిల్లా అధికారులు, క్రీడా సంఘాలు, క్రీడాకారులు, జిల్లా క్రీడా సాధికార సంస్థ అధికారులతోనూ శనివారం జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరింద్ర ప్రసాద్ తో కలిసి సమావేశం అయ్యారు, ఈ సమావేశంలో జిల్లాలో క్రీడా మైదానాల ఏర్పాట్లు, క్రీడల అభివృద్ధి కొరకు చేయవలసిన ప్రణాళికలు గురించి ఒలింపియన్, అర్జున అవార్డు, ద్రోణాచార్య అవార్డు గ్రహీతలతోనూ, అంతర్జాతీయ క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులతోనూ పలు అంశాలపై చర్చించారు, ఈ సమావేశంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిని జూన్ గ్యాలియట్ జిల్లాలో గల క్రీడలకు సంబంధించి మరియు జిల్లా క్రీడా సాధికార సంస్థ గురించి వివరించారు, ఈ సమావేశంలో అథ్లెటిక్,సింథటిక్ ట్రాక్,హాకీ అస్ట్రో టర్ఫ, మల్టీపర్పస్ ఇండోర్ హాల్, క్రీడాకారుల వసతికి ఏర్పాట్లు, క్రీడా మైదానాల నిర్మాణానికి చర్చించారు, అలాగే బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ, బీచ్ హ్యాండ్ బాల్, బీచ్ ఫుట్ బాల్, మొదలగు బీచ్ క్రీడల నిర్వహణ కొరకు క్రీడా సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో అభ్యర్థించారు, అలాగే ఒలింపిక్ భవనం నిర్మాణం కొరకు, జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడా మైదానాల నిర్మాణం కొరకు జిల్లా




కలెక్టర్ ను కోరారు, ఈ కార్యక్రమంలో వీఎంఆర్ బీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్, ది ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కే సూర్యనారాయణ, ఒలింపిక్ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ఎం వి మాణిక్యాలు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ వెంకటేశ్వరరావు(బాక్సింగ్) ఎస్ జై రామ్, అర్జున అవార్డు గ్రహీత (బాక్సింగ్) డాక్టర్ ఎం విజయ మోహన్ దీన్ ఆఫ్ స్టోర్స్ ఆంధ్ర యూనివర్సిటీ, ఇంకా క్రీడా సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మరియు జిల్లా క్రీడా సాధికార సంస్థ క్రీడా శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలి...

**అక్షర విజేత కోటనందూరు.**

ప్రతి ఒక్కరూ తమ మాతృ దేశం యొక్క సంస్కృతి సంప్రదాయాలును కాపాడుకోవాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు, జిల్లా సహ కన్వీనర్ కంబాల నారాయణరావు పిలుపునిచ్చారు.కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కోటనందూరు మదర్ విద్యాసంస్థలో జరిగిన తుని ఖండ్ కు సంబంధించిన తుని, కోటనందూరు, రౌతులపూడి, తొండంగి మండలాలుకు చెందిన గ్రామ కన్వీనర్ల శిక్షణా తరగతులుకు హాజరై మాట్లాడారు. దేశ సరిహద్దులలో సరిహద్దులలో విదేశీ శక్తులు నుండి మన దేశాన్ని రక్షించడం కోసం సైన్యం ఉందని, అదే దేశం లోపల దేశాన్ని ధర్మాన్ని రక్షించడం కోసం ఎవరున్నారని ప్రశ్నించారు. మన దేశాన్ని మన కుటుంబంగా భావించి విదేశీ సంస్కృతి నుండి మన దేశ సంస్కృతిని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నెమ్మాది సత్యనారాయణ, ఖండ ధర్మ ప్రచారక్ పంపన బోయిన వరహాలు,దాడి మరిడి బాబు, వెలగా రంగనాయకులు, మదర్



విద్యాసంస్థలు అధినేత పెనుముచ్చు నాగేశ్వరరావు,గ్రామ కన్వీనర్లు, సహ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు...

**అక్షర విజేత రాయదుర్గం**

రాయదుర్గం :పట్టణంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు ను ఘనంగా ప్రారంభించారు. శనివారం ఉదయం పట్టణంలోని 30వ వార్డులో ఇంఛార్జి భలే శంకర్ ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వాలను పునరుద్దరణ చేశారు. ఆయన మాట్లాడుతూ రూ.100 లతో రూ.5 లక్షల ప్రమాద బీమా
టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందుతుందని పసుపులేటి నాగరాజు తెలిపారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి.. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు టీడీపీ పెంచిందన్నారు.అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు సాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లప్ప, రావుట్ రాజశేఖర్, ఆటో వెంకటేశులు, బుదురు తిప్పేస్వమి, తదితరులు పాల్గొన్నారు.



## భీమవరం ఎల్. హెచ్ టౌన్ హాల్ ప్రెసిడెంట్ గా కోళ్ల.రామ చంద్ర రావు (అబ్బులు) ఎంపిక...



### ఘనంగా సత్కరించిన రాయలం టి.డి.పి,జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు...

**అక్షరవిజేత,భీమవరం:**

పచ్చిమ గోదావరి జిల్లా భీమ వరం ఎల్ హెచ్ టౌన్ హాల్ నందు జనరల్ బాడీ సమా వేశం మరియు నూతన కార్య వర్గ సభ్యుల ఎంపిక కు ఎలక్ష న్స్ నిర్వహించడం అనేది అందరికి విధితమే.అయితే గత సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి గెలుపుకు విశేష సేవలందించి న రాయలం గ్రామ ఇంచార్జి మాజీ సర్పంచ్ కోళ్ల.రామచంద్ర రావు (అబ్బు లు)ను ఎల్. హెచ్ టౌన్ హాల్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేయటం గమనార్హం. అనంతరం రాయలం గ్రామ పంచాయతీ కార్యా లయం నందు పత్తి హరివర్ధన్ అధ్యక్ష తన సత్కార సభ ఏర్పా టు చేయడం జరిగింది. రాయలం మాజీ ఉపసర్పంచ్ దండు. సోమరాజు మరియు జనసేన టౌన్ జనరల్ సెక్రెటరీ పత్తి హరి వర్ధన్ మరియు జనసేన టిడిపి నాయకులు పాల్గొని ఎల్. హెచ్ టౌన్ హాల్ ప్రెసిడెంట్ గా ఎంపికైన కోళ్ల. రామ చంద్ర రావు (అబ్బులు)కు శుభాకాం క్షలు తెలిపి అనంతరం సాలు వాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాయలం గ్రామ ఇంచార్జ్ మాజీ సర్పంచ్ కోళ్ల అబ్బులు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం తో అధిష్టానం ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమం గా నిర్వహిస్తానని అదేవిధంగా రాయలం గ్రామ అభివృద్ధికి ఎల్ హెచ్ టౌన్ హాల్ అభివృద్ధి కి కృషి చేస్తానని ఆయన తెలియ జేశారు. అనంతరం నాపై అభిమానంతో ఇక్కడకు వచ్చి శుభాకాంక్షలు తెలియ జేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాద ములు తెలియజేశారు కార్యక్ర మంలో జనసేన టౌన్ జనరల్ సెక్రటరీ పత్తి హరివర్ధన్, రాయ లం ఇన్ ఛార్జ్ కోళ్ల రామచంద్ర రావు (అబ్బులు),మాజీ సర్పం చ్ గుసిడి సూరి బాబు, యర్రం శెట్టి శివకృష్ణ, కోళ్ల సీతారామ య్య, కోళ్ల ఫణి, కునా శ్రీనివా స్, వీరమల్లు శ్రీను, మెల్ల ప్రవీ ణ్, విజయ, ప్రవల్లిక, దారబ త్తుల నాగ శ్రీనివాస్, కనకరా జు, గాదిరాజు సుబ్బ రాజు, కారుమూరి సత్యనా రాయణ మూర్తి, గౌతమ్, శ్రీవల్లి, జన సేన, టీడీపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### అమర వీరుల స్మారక ఉత్సవాలు భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం....

### విద్యార్థులకు పోలీసు ఆయుధాలు, పరికరాలపై

# అవగాహన సదస్సు...

**అక్షరవిజేత, కాకినాడ:**




కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో జరుగుతున్న పోలీస్ అమరవీరుల స్మారక కార్యక్ర మాలలో భాగంగా ఈరోజు శనివారం జిల్లా పోలీస్ కార్యా లయం నందు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఏఆర్ పోలీసు అధికా రులు సిబ్బంది పోలీసులు విధి నిర్వహణలో భాగంగా ప్రతి దినం ఉపయోగించే సాంకే తికత పరికరాలు, కమ్యూనికే షన్, బాంబ్ టెక్షన్, డిస్పోజల్ సామాగ్రి, వివిధ రకాల ఆయు ధాలు, పోలీసు జాగిలాలు పని తీరు, డ్రోన్స్ వినియోగం, వేలి ముద్రల సేకరణ, బాడీవార్న్ కెమెరాలు, లాక్డ్ హౌస్ మానిట రింగ్ సిస్టమ్, ట్రాఫికి పోలీసు లు వినియోగించే బ్రీత్ఎనలై జర్స్, సిగ్నల్స్, స్పీడ్ గన్, మరియు ఇతర పరికాలు, నేర పరిశోధన లోను, బాంబ్లను గుర్తించడం లో పోలీసు డాగ్స్ పని తీరు, బాంబ్ డిస్పోజల్ పరికరాలు గురించి కాకినాడ ప్రవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు అవగాహన కల్పిస్తున్నా మని తెలిపారు. కార్యక్రమం రెండు రోజుల పాటు 26.10. 24 మరియు 27.10.24 తేదీలలో నిర్వహిస్తామని విద్యార్థులు, ప్రజలు వచ్చి ఈ ఓపెన్ హౌస్ కార్య క్రమాన్ని తిలకించాలని తెలిపారు.

### గురుకుల విద్యార్థులకు పడాల ట్రస్ట్ వారు దుస్తులు పంపిణీ..

**అక్షర విజేత కోటనందూరు.**

పడాల ట్రస్ట్ కాకినాడ వారు తుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్(బాలురు) గురుకులంలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులకు సుమారు లక్ష యాభై వేల రూపాయలు విలువచేసే రెడీమేడ్ దుస్తులు తుని రూరల్ సీఐ జి చెన్నకేశవరావు ,ఏవో శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు గురుకులం ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురుకులం సిబ్బంది పాల్గొన్నారు.పడాల ట్రస్ట్ వారికి గురుకులం ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# లక్ష సభ్యత్వాలు మన లక్ష్యం కావాలి:: ఎమ్మెల్యే గంటా

**అక్షర విజేత విశాఖ బ్యూరో::**

కార్యకర్తల పునాదులపై నిర్మించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఈసారి పార్టీ సభ్యత్వ నమోదు లక్షకు పైగా ఉండాలని, ఇది మన లక్ష్యంగా పనిచేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు, భీమిలి క్యాంపు కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో 1.76 వేల ఓట్లు వేసి ప్రత్యర్థి కంటే 92 వేల 401 ఓట్ల మెజారిటీతో నన్ను గెలిపించి భీమిలి ప్రజలు చరిత్ర సృష్టించారని అన్నారు, సభ్యత్వ నమోదులో లక్ష మార్కును అందుకొని భీమిలి నియోజకవర్గం టిడిపికి కంచు కోటని మరోసారి నిరూపించాలన్నారు, నిర్దేశించిన సమయానికంటే ముందుగానే లక్ష్యాన్ని చేరుకోవాలని, దీనికోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు, సభ్యత్వ నమోదు పురోగతిని ప్రతిరోజు స్వయంగా సమీక్షిస్తానన్నారు, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులుతో సహా నియోజకవర్గంలోని పార్టీ పదవులు కూడా ప్రకటిస్తామని చెప్పారు, తెలుగువారి ఆత్మగౌరవం కోసం పార్టీ స్థాపించిన ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ పునరంకితం కావాలన్నారు, పెన్షన్ హౌసింగ్ వంటి సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజలకు పరిచయం చేసింది తెలుగుదేశం పార్టీ అని వివరించారు, క్షేత్రస్థాయి కార్యకర్తల పునాదులపై బలోపేతమైన పార్టీ తమదని, ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 80 లక్షల సభ్యత్వాలను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు, రాష్ట్రం 13 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమాన్ని అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే అన్నారు, ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని



పొందుతుందని తెలిపారు, విధ్వంసంతో పాలన మొదలుపెట్టిన జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి చెడ లేకుండా చేశారని విమర్శించారు, తప్పుడు కేసులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును 53 రోజులపాటు జైల్లో ఉంచినందుకు 11 సీట్లు మాత్రమే ఇచ్చి రాష్ట్ర ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు, మొబైల్ ద్వారా ఎమ్మెల్యే గంటా తన సభ్యత్వాన్ని నమోదు చేసుకుని కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, కార్యక్రమంలో పార్టీ నాయకులు కోరాడ రాజబాబు, గాడు వెంకటప్పెడు, డి ఎ ఎన్ రాజు , కే దామోదర్ రావు, కోరాడ రమణ, బి ఆర్ బి నాయుడు, గాడు అప్పలనాయుడు,తాత్రాజు అప్పారావు, వై జీవన్ కుమార్, దాసరి శ్రీనివాస్,మొల్లి లక్ష్మణరావు, అక్రమాని వెంకట్రావు, రాజు, చందక అప్పలరాజు, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చాతీ,మానసిక వికలాంగుల ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అక్షర విజేత విశాఖ బ్యూరో::ఎ**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు అందించ వైద్య సేవలు మరింతగా మెరుగుపరిచేందుకు వైద్యులు కృషి చేయాలని అన్నారు విశాఖ జిల్లా కలెక్టర్ ఎం ఎం హరేందర్ ప్రసాద్, అలాగే రోగులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు,శనివారం సాయంత్రం ఆయన నగరంలోని ప్రభుత్వ చాతి ఆసుపత్రి, మానసిక వికలాంగుల ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు, అక్కడ పరిస్థితులను అడిగి తెలిసు ఉన్నారు, ముందుగా ప్రభుత్వ చాతీ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించి, వార్డుల్లో పర్యటించి రోగులతో మాట్లాడారు, వైద్య సేవలు ఎలా అందుతున్నాయని రోగులని అడిగి తెలుసుకున్నారు, ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ ను తనిఖీ చేసి ఓపిని పరిశీలించి హాజరు పట్టికను చూశారు, ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించారు, వైద్య సేవలపై ఆరా తీసిన అనంతరం ప్రభుత్వ మానసిక ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలను, రోగులకు అందుతున్న చికిత్స పద్ధతులను పరిశీలించి వాటిల్లో రోగులతో మాట్లాడి తన సంతృప్తిని వ్యక్తం చేశారు, ఆసుపత్రిలో పలు వార్డులను తనిఖీ చేసి అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు, అనంతరం



ఆసుపత్రి పర్యవేక్షకులు వివిధ విభాగాలు వైద్యాధికారులకు తగు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట మానసిక ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి, హెచ్ ఓ డి డాక్టర్ డి విజయలక్ష్మి, పర్యవేక్షణ అధికారి డాక్టర్ తులసీదర్ రెడ్డి, ఛాతి ఆసుపత్రి ఆర్ఎంఓ సునీల్ కుమార్, ఆయా ఆసుపత్రుల వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

## జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు,పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**అక్షర విజేత, దేవరపల్లి**

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు రాజమహేంద్రవరం మోరంపూడి జంక్షన్ లో శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు తూర్పుగోదావరి జిల్లా ఎన్డీఏ కూటమి సమావేశానికి విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాబోతున్న గ్రాడ్యుయేట్ ఎలక్షన్లలో మన కూటమి అభ్యర్థిని విజయానికి అందరూ కష్టపడి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు తీసుకోవాలి వివరించారు. కొత్త ఎమ్మెల్సీ ఓట్లను మండల పరిధిలో వాటర్ లోను గుర్తించి వారి పేర్లను నమోదు చేయాలి, నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా నూతన గ్రాడ్యుయేట్ ల ఓట్లను ఏ విధంగా వాటి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రణాళికలు పై నియోజకవర్గ ఎమ్మెల్యేల, ఇన్చార్జిల సమక్షంలో సమీక్షించారు. రాబోయే నీటి సంఘాల ఎలక్షన్లలో కూటమి అభ్యర్థుల విజయం కు పాటుపడాలని తూర్పుగోదావరి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు అన్ని పార్టీల ఇన్చార్జిలకు జిల్లా మంత్రి ఆదేశించారు తెలియజేశారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎలక్షన్, నీటి సంఘాల ఎన్నికలు , సొసైటీ ఎలక్షన్లలో, ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు.. ఇంతకాలం పార్టీల కోసం కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు ఈ గ్రాడ్యుయేట్



ఎన్నికల్లో , నీటి సంఘాల ఎన్నికల్లో, సొసైటీ పాలకవర్గాల్లో ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు కార్యక్రమంలో సినిమాటోగ్రఫీ పర్యటక శాఖ మంత్రి కందులు దుర్గేష్, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల, రామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నెల్లిమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జనసేన గోపాలపురం ఇన్చార్జి డి సువర్ణ రాజు, టూరిజం బోర్డ్ డైరెక్టర్ గంటా స్వరూప, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రియ సౌజన్య, గోపాలపురం నియోజకవర్గం లోని జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయండి

**అక్షరవిజేత. రామకుప్పం:-**

మండలం పరిధిలోని ఎమ్మార్పీఎస్. ఎం ఎస్ పి . ఇతర అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం మాజీ నాయకులు సమావేశం వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ మాదిగ మరియు. ఎమ్మార్పీఎస్ కుప్పం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ ఎస్ రాజ్ కుమార్ మాదిగ హాజరయ్యారు ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ రామకుప్పం మండల అధ్యక్షులు గోవిందప్ప మాదిగ అధ్యక్షతనలా ఈ సమావేశంలో జరిపారు మందకృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టులో సానుకూలమైనటువటి తీర్పు వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా రాయలసీమ జిల్లాఅయినా ఆంధ్రప్రదేశ్ అతిపెద్ద మాదిగల ఉన్న ఉమ్మడి చిత్తూరు జిల్లా గడ్డకు మాదిగల ఆత్మగౌరవ పతాకం ఎస్సీ వర్గీకరణ విజయసారథి మహాజననేత అభినవ అంబేద్కర్ గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ నవంబర్ 4వ తేదీన ఉదయం 10 గంటలకు తిరుపతి విచ్చేయుచున్న సందర్భంగా జిల్లాలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలు అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమం పట్ల సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. మండలానికి కార్యక్రమ ఏర్పాట్లు చేయడానికి కూడా ప్రచార కమిటీలు మరియు సదస్సు కమిటీ కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం అధ్యక్షులు పాపన్న మాదిగ మాజీ మండల అధ్యక్షులు రామకృష్ణ మాదిగ సీనియర్ నాయకులు బాబు మాదిగ వెంకటేష్ మాదిగ విజయ్ మాదిగ గోపి మాదిగ మంజునాథ్ మాదిగ ముత్తు మాదిగ. బాబు మాదిగ. పలని మాదిగ. జీడిగుట్టలు వెంకటేష్. మాధవ. భాను ప్రకాష్. నవీన్. చైతన్య. రమేష్. విజయ్. ఇతర అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# విశాఖ జిల్లా డీఈఓ గా ఎన్ ప్రేమ్ కుమార్

**అక్షర విజేత విశాఖ బ్యూరో::**

విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎన్ ప్రేమ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు, అనంతరం ఆయన కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు, ఆయన గతంలో విజయనగరం విద్యాశాఖ అధికారిగా పని చేస్తూ విశాఖ జిల్లాకు బదిలీపై వచ్చారు, అలాగే ఉమ్మడి విశాఖ జిల్లా విద్యాశాఖలో డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా పనిచేశారు, ఇక్కడ డీఈఓ గా పనిచేస్తున్న ఎన్ చంద్రకళ పల్నాడు జిల్లాకు డిఎస్ఈఓ గా బదిలీ అయ్యారు.



## పోలీస్ అమరవీరుల స్మార కోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభిం చిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి...






**అక్షరవిజేత,భీమవరం:**

పోలీసు అమరవీరుల త్యాగా లను, సేవలను స్మరించు కుంటూ అక్టోబర్ 21 నుంచి 31 వ తేది వరకు నిర్వహిస్తు న్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణం నందు గల త్యాగరాజ భవన్ నందు ఓపెన్ హౌస్ ( పోలీసు లు విధి నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ఉపయోగించే సాధనాల ప్రదర్శన) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు స్కూల్స్/కళాశాల విద్యార్థులు తరలిరాగా ఎస్పీ, ఇతర పోలీసు అధికారులు 'ఓపెన్ హౌస్' లోని, విద్యార్థులతో మమేకమై, అప్యాయంగా మాట్లాడారు. అనంతరం ఎస్పీ, ఏఆర్ హౌ అధికారులు, సిబ్బందిహొ పోలీసుశాఖ విధి నిర్వహణలో ఉ పయోగించే వివిధ ఆయుధాలు, అత్యా ధునిక పరికరాలు పట్లహొ విద్యార్థులకు అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో – తీవ్రవాదులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల సంస్మరణార్థం ఈ రోజున "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ 'ఓపెన్ హౌస్'లో పోలీసుశాఖ ఉపయోగించే సాంకేతికత, క్లూస్ టీం, కమ్యూనికేషన్, బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ వివిధ ఆయుధాలును విద్యార్థులకు చూపించి వాటిగురించివివరించారు. అసాంఘిక శక్తుల అణచివేతలో, శాంతి భద్రతల పరిరక్షణలో, నేర నియంత్రణ మరియు నేర దర్యాప్తులో పోలీస్ వారు తీసుకునే చర్యల గురించి వివరించడమే ఈ ఓపెన్ హౌజ్ కార్యక్రమ = ముఖ్య ఉద్దేశం అని శ్రీ ఎస్పీ గారు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ మరియు నేర దర్యాప్తులో ఉపయోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి విద్యార్థిని విద్యార్థులకు – అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం సంతోషకరమని తెలిపారు. విద్యార్థిని – విద్యార్థులు ఈ అవకాశాన్ని కా సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తేలిపారు. ఈ ఓపెన్ హౌస్కార్యక్రమము నిర్వహిం చడం వలన సమాజ శ్రేయస్సు కొరకు పోలీస్ వారు నిర్వర్తించే విధులు గురించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహనహొ ఏర్పడి, దీని ద్వారా ప్రేరణ పొంది, తద్వారా యువత పోలీస్ శాఖ మరి యు ఇతర భారత బలగాలలో సేవలందించడానికి ముందుకు రావడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్.,తో పాటు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ రావూరి గణేష్ జయసూర్య , జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ శ్రీహా ఎం. సత్యనారాయణ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ సిఎం రమేష్ సమక్షంలో బిజెపిలో చేరిన ముమ్మన దేముడు

**అక్షర విజేత పెందుర్తి::**

నిన్నటి వరకు వైయస్సార్సీపీలో విశాఖ 95 వ వార్డు కార్పొరేటర్ గా ఓ వెలుగు వెలిగిన ముమ్మన దేవుడు శనివారం అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సమక్షంలో బిజెపిలో చేరి కాషాయ కండువాను కప్పుకున్నారు, ఆయనతో పాటు ఆయన ముఖ్య అనుచరులు వైసీపీకి బాయ్ బాయ్ చెప్పి బిజెపిలో చేరారు, ఈ సందర్భంగా సీఎం రమేష్ కార్పొరేటర్ ముమ్మన దేవుడికి మరియు ఆయన ముఖ్య అనుచరులకు కాషాయ కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా దేవుడు మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం లో వైసీపీ బలోపేతానికి తాను ఎంతో కృషి చేశానని, పార్టీ తరఫున పెందుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎనలేని సేవలందించానన్నారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడినై తాను బిజెపిలో చేరడానికి తమ అనుచర వర్గంతో పలు తపాలుగా చర్చించుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.



# బ్రహ్మోత్సవాలలో భాగంగా కృష్ణావతారం లో వాడపల్లి వేంకటేశుడు

**అక్షర విజేత ఆత్రేయపురం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో కొలువైయున్న చందన స్వరూపుడు శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేత స్వయంభు క్షేత్రం శ్రీవారి 12వ వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా శనివారం తెల్లవారుజామున శ్రీవారి మేలుకొలుపు సేవ అలంకరణ ఉత్సవం సుప్రభాత సేవ స్వామివారి మొదటి హారతితో భక్తులకు దర్శనం కల్పించారు. దూరప్రాంతాల నుండి స్వామివారి దర్శనానికి శుక్రవారం సాయంత్రానికి ఆలయాన్ని చేరుకుని తెల్లవారుజామున గౌతమీ గోదావరిలో తలస్నాలను ఆచరించి తల నీలాల మొక్కబడులను తీర్చుకున్ని సాంప్రదాయమైన దుస్తులతో ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రధక్షణాలు



నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవంలో భాగంగా 6వ రోజు శ్రీ వారు శ్రీకృష్ణ అలంకరణతో సూర్యప్రభ వాహన సేవ,మోహిని అలంకరణతో "చంద్రప్రభ వాహన సేవ పై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి గర్భ గుడి లో వివిధ రకాల పండ్లతో ఎంతో సర్వంగా సుందరంగా అలంకరించారు. స్వామివారి పూజా కార్యక్రమానికి వివిధ రకాల పూలతో స్వామివారిని పూజించారు.ఆలయ వేద పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో సంకల్పము, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, సప్తకలశారాధన, మహాస్నపనము, ప్రధానహెూమ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి



వెంకటరాజు దంపతులు, గ్రామ సర్పంచ్ కాయల జగన్నాథం దంపతులు, పారిశ్రామికవేత్త గబ్బర్ సింగ్ సోదరుడు, ముదునూరి రామభద్రిరాజు దంపతులు స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.మహాపుష్పయాగము" నీరాజన మంత్రపుష్పములు, తీర్ధప్రసాద వితరణ. అర్చకుల బృందం ఎంతో చక్కగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారు శ్రీకృష్ణ అలంకరణతో సూర్యప్రభ వాహన సేవలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్నారు. సాంప్రదాయమైన డోలు సన్నాయిలతో వివిధ కళా బృందాల మధ్య స్వామివారి ఊరేగింపు ఎంతో చక్కగా నిర్వహించారు.సాయంత్రం స్వస్తివచనము, ప్రధానహెూమములు, "సహస్ర దీపాలంకరణ సేవ", దిగ్దేవతా బలిహారణ, విశేషానీరాజన మంత్రపుష్పములు, తీర్ధప్రసాద వితరణ,అనంతరం మోహిని అలంకరణతో చంద్రప్రభ వాహన సేవలో భక్తులకు దర్శనమిస్తూ ఆలయ మాడవీధుల్లో విహరించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను తిలకించడానికి వేలాది సంఖ్యలో భక్తుల తరలివచ్చి మోహిని అలంకరణ లో చంద్ర వాహన సేవలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

# శాశ్వత సభ్యత్వం తీసుకున్న చైర్మెన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి





**అక్షర విజేత ప్రతినిధి కర్నూల్,**

డోన్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వారి కార్యాలయం నందు తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రుసుము రూ.100000 (లక్ష రూపాయలుతో) %ఱఋ% శాశ్వత సభ్యత్వం చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అందిస్తుందని. గతంలో ఈ బీమా సౌకర్యం 2 లక్షలు మాత్రమే ఉండేదని అన్నారు. కార్యకర్తల కుటుంబంలోని విద్యార్థులకు చదువుకు ఆర్థిక సాయం తెలుగుదేశం అందిస్తుందని అన్నారు. కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు ఉపాధి పొంది వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా పార్టీ ఎంపర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలోమాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు, నీలం ప్రభాకర్ తదితరులుపాల్గొని సభ్యత్వం నమోదు చేసుకున్నారు.

# శాశ్వత సభ్యత్వం తీసుకున్న చైర్మెన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

**అక్షర విజేత ప్రతినిధి కర్నూల్,**

డోన్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వారి కార్యాలయం నందు తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రుసుము రూ.100000 (లక్ష రూపాయలుతో) %ఱఋ% శాశ్వత సభ్యత్వం చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అందిస్తుందని. గతంలో ఈ బీమా సౌకర్యం 2 లక్షలు మాత్రమే ఉండేదని అన్నారు. కార్యకర్తల కుటుంబంలోని విద్యార్థులకు చదువుకు ఆర్థిక సాయం తెలుగుదేశం అందిస్తుందని అన్నారు. కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు ఉపాధి పొంది వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా పార్టీ ఎంపర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలోమాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు, నీలం ప్రభాకర్ తదితరులుపాల్గొని సభ్యత్వం నమోదు చేసుకున్నారు.



## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు అవగాహన కల్పించిన : ఎస్సై వెంకటసుబ్బయ్య



**రామసముద్రం.అక్టోబర్ 26 అక్షర విజేత.** రామసముద్రం మండల కేంద్రం లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకటసుబ్బయ్య ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు చట్టలపై అవగాహన కల్పించారు. పోలీస్ లు వినియోగించే ఆయుధాలు గురించి క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు.ఎస్సై విద్యార్థులతో మాట్లాడుతూ ఇప్పటి నుంచే మీరు క్రమశిక్షణ తో మెలగాలని చెడు అలవాట్లజోలికి వెళ్ళరాద ని మొబైల్ గేమ్ లు ఆడరాదని బాగా చదువు కుని మంచి విద్యా వంతు లుగా ఎదగాలన్నారు. ఉన్నత మైన శిఖారాలకు చేరుకోవాలన్నారు. మీ గురువులకు, మీతల్లి దండ్రులకు మీ గ్రామానికి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమం లో ఎస్సై వెంకటసుబ్బయ్య, ఎచ్ ఎం చిట్టిబాబు, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దీపావళి సందర్బంగా అనుమతులులేకుండా బాణా సంచా దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు...తప్పవు..! జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్...

**అక్షరవిజేత,అమలాపురం:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రెవెన్యూ పోలీస్ అగ్నిమాపక శాఖ అధికారులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ సూచించిన ప్రదేశాలలో మాత్ర మే దుకాణాల ఏర్పాటుకు అవకాశం అక్టోబర్ 29 నుంచి అక్టోబర్ 31 సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే విక్రయించడానికి అనుమతి అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ ప్రమాదాలు జరగకుండా దుకాణాలు నిర్వహించు కోవాలి. అధికారులు జారీచేసిన తాత్కాలిక లైసెన్సులు పొందినవారు మాత్రమే బాణాసంచా దుకాణాలు నిర్వహించాలని అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తున్న దుకాణాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శుక్రవారం ఓ ప్రకట నలో తెలిపారు దీపావళి పర్వదినం సందర్భంగా దుకాణాలు ఏర్పాటు, చేసుకొని విక్రయించాలనుకునేవారు బాణాసంచా ముందస్తుగానే తాత్కాలిక దుకాణాలు నిర్వహించడానికి రెవెన్యూ, పోలీస్ అగ్నిమాపక శాఖ అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలన్నారు. తాత్కాలిక లైసెన్స్ పొందడానికి స్థానిక మండల పరిధిలోని రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక అధికారులకు దరఖాస్తు చేసుకున్న పిమ్మట వారు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి అనుమతులు ఇవ్వచ్చని నివేదించిన తర్వాత సదరు రెవెన్యూ డివిజన్ అధికారి లైసెన్సులు జారీ చేస్తారని పేర్కొన్నారు. రెవెన్యూ పోలీస్ అగ్నిమాపక శాఖ అధికారులతో . కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఒక నిర్దేశిత ప్రాంతంలో బాణా సంచాలు విక్రయించడానికి ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేని ప్రాంతాలను గుర్తిస్తారన్నారు. ముగ్గురు సభ్యుల కమిటీ సూచించిన ప్రదేశాలలో మాత్రమే తాత్కాలిక లైసెన్సులు పొందిన వ్యాపారస్తులు అందరూ దుకాణాలు నిర్వహించుకోవాలని తెలిపారు. లైసెన్సులు లేకుండా దుకాణాలు. ఏర్పాటు చేసి బాణాసంచాలు విక్రయిస్తే ఆ సంబంధిత దుకాణాలను సీజ్ చేసి దుకాణాల నిర్వహిస్తున్న వారిపై 31తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా అక్టోబర్ 29, 30, తేదీల్లో మాత్రమే దుకాణాలునిర్వహించాలన్నారు. అక్టోబర్ 31 దీపావళి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే బాణాసంచా విక్రయించాలని పేర్కొన్నారు. దుకాణదారులు భద్రతపరంగా అన్ని జాగ్రత్తలు. తీసుకొని అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ ఎటువంటి చర్యలు ప్రమాదాలకు అస్కారం లేకుండా దుకాణాల నిర్వహించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

